# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ 110001

ఫిబ్రవరి 07, 2013

## బీజేపి అధ్యక్షుడు శ్రీ రాజ్నాథ్ సింగ్ గారు చెన్నైలో చేసిన ప్రకటన

### గందరగోళంగా ఉన్న యు.పి.ఎ. యొక్క దౌత్య వ్యవహారాలు

దౌత్య, రక్షణ వ్యూహాల్లో యు.పి.ఎ. యొక్క నిర్వహణ పేలవంగా ఉండడమే కాకుండా, అవి పొందికగాను, సరళంగా కూడా లేవు. గత ఎనిమిదేన్నళ్లగా మన ఇరుగుపొరుగు దేశాలతో యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క పరస్పర సంభందాలు ఇబ్బందులకు గురయ్యాయి, అది ముఖ్యంగా మనోస్థైర్య లోపం, సమయస్ఫూర్తి లోపం వలన జరిగింది.

ఒక వైపు పాకిస్తాన్ భారత వ్యతిరేక పోకడలను కొనసాగిస్తూ ఉంటే, మరో వైపు చైనా భారత్ ను చుట్టుముట్టే ప్రయత్నంలో ఉన్నది. పాకిస్తాన్ చైనాతో కలిసి భారత రక్షణ అవసరాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నది. ఇటీవల ఆ దేశం గ్వదార్ ఓడరేవు నిర్వహణను చైనాకి అప్పచెప్పడంతో ఆ దేశానికి అరేబియన్ సముద్రంలో బలమైన స్థానం కల్పించింది. మనతో ఎంతోకాలంగా స్నేహసంబంధాలు కలిగిన శ్రీ లంక దేశం కూడా చైనాతో రక్షణ సంభందాలను మెరుగుపరిచే దిశగా పయనిస్తున్నది, ముఖ్యంగా హంబంతోట అనే ఓడరేవులో చైనాకి చొరవ కల్పించడం ద్వారా.

శ్రీ లంక భారత దేశంతో చాలా ఆశక్తికరమైన సంబంధాలను కలిగి ఉన్నది. తమిళ జాతుల విషయంలో యు.పి.ఎ. ప్రభుత్వం చాలా విషయాల్లో రాజీపడింది, అది ఆ దేశంపై వచ్చే యుద్ధపరమైన నేరాల విషయంలో వచ్చే ప్రపంచ వత్తిడిని తగ్గించే సహాయం కూడా చేసింది. శ్రీ లంక తమిళులపై జరిపిన అత్యాచారాలలో వచ్చిన గుణపాఠాలను సరిదిద్దే ఆలోచనతో ఒక (ఎల్.ఎల్.ఆర్.సి.) కమిటీని నియమించింది. ఎల్.ఎల్.ఆర్.సి. తమ సలహాలను రెండేండ్ల ముందే సమర్పించగా, వాటిపై ఇంకా ఎటువంటి చర్యా తీసుకోలేదు.

శ్రీ లంక ప్రభుత్వం రాజ్యాంగంలో చేసిన 13వ సవరణలో తమిళ ప్రాంతాలకు కొన్ని అధికారాలను అప్పచెబుతామని మాటిచ్చింది. యు.పి.ఎ. ప్రభుత్వం దాని ఆశలనన్నింటినీ తమిళులను పాలనలో కలుపుకొనడం, దెబ్బతిన్న

ప్రాంతాలను పునర్నిర్మాణం ప్రతిపాదించే 13వ సవరణపైనే పెట్టుకొన్నది. కానీ, శ్రీ లంక ప్రభుత్వం అటువంటిదేదీ చేయడానికి ససేమిరా అంటున్నది. అది యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క పెద్ద దౌత్యపరమైన విఫలత. దౌత్యపద్ధతుల్లో శ్రీ లంకలో నివసిస్తున్న తమిళులకు పరిహారం, పునరావాసం, స్థితిగతుల మెరుగుపరచడం లాంటి చర్యలు చేపట్టాలని కోరాలని, బీజేపి  ప్రధాన మంత్రిని డిమాండు చేస్తున్నది.

పాల్క్ జలసంధిలో తమ వృత్తిని కొనసాగించి జీవనం గడుపుతున్న తమిళ నాడు మత్స్యకారుల భద్రత విషయాన్ని కూడా యు.పి.ఎ. ప్రభుత్వం ఆ దేశంతో చర్చించాలి. ఈ మత్స్యకారులను పదేపదే హింసించడం జరుగుతూంది, గత కొన్నేళ్లుగా శ్రీ లంక నౌకాదళం ఎంతో మందిని చంపిన ఉదంతాలు కూడా ఉన్నాయి. మన మత్స్యకారుల భద్రత, రక్షణకు సంబంధించిన విషయాలపై యు.పి.ఎ. ప్రభుత్వం శ్రీ లంక ప్రభుత్వంతో ఒడంబడికలు చేసుకోవాలి.

## కావేరి జలాల వివాదాలు

కావేరి జల వివాదాల ప్రత్యేక న్యాయస్థానం ఫిబ్రవరి 20లోగా జల పంపిణీ పథకాన్ని ప్రకటించాలన్న ఆదేశాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రక్కన పెట్టింది. జలం అనేది దేశంలో సున్నితమైన రాజకీయ విషయం. యు.పి.ఎ. ప్రభుత్వం ఈ విషయంలో చాలా జాగ్రత్త వహించాలి, ఎందుకంటే అది రాష్ట్రాల మధ్య సంబంధాలపై ప్రభావం చూపుతుంది. తుది నిర్ణయాన్ని ప్రకటించే ముందు ప్రధానమంత్రి తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులతో కలిసి వారి మధ్య సయోధ్య కుదర్చాలి.

కావేరి జల వివాదాల ప్రత్యేక న్యాయస్థానం తమ ఆదేశాన్ని ఫిబ్రవరి 05, 2007 నాడు ప్రకటించినప్పటినుండి ఆరేండ్లు గడిచాయి. ఇప్పుడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం దీనిని అత్యంత ముఖ్యమైన విషయంగా పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## దేశంలో పెరుగుతున్న సంస్కృతిక వైషమ్యాలు

ఇటీవల వెలుగులోకి వచ్చిన సంస్కృతిక వైషమ్యాలు బీజేపికి చింతను గుర్తిచేసాయి. క్రొత్త ఆలోచనలకు, వివిధ రకాల ఆలోచనలకు తావు కల్పించకపోతే మన దేశం ఒక వైషమ్యపూరిత సమాజంగా మారే ప్రమాదం ఉన్నది.

సినిమాలు, సంగీతం, పుస్తకాలు, అటువంటి ఇతర రూపాల్లో ప్రజా మ్ధస్సును ప్రభావితంచేసే సరళులు క్రొత్త ఆలోచనలకు సోపానాలు, అందువలన అవి కూడా ప్రబలెందుకు కావాల్సిన స్థానాన్ని కల్పించాలి. ఆ ఆలోచనలను వ్యతిరేకించేవారికి వారి వాదనను వినిపించే హక్కు ఉన్నది, కానీ వారికి బలప్రయోగం, బెదిరింపు, హింసకు పాల్పడే అవకాశం లేదు.

భారత రాజ్యాంగంలో పేర్కొన్న వాక్స్వాతంత్ర్యం పూర్తిగా ఒకరి సొంతంకాదు, దానిని పొందడానికి కొన్ని బాధ్యతలు కూడా అనుసరించాలి. సామాజిక గుర్తింపులు ముఖ్యమే, వారి ఆలోచనలను భంగపరచరాదు. దురదృష్టం ఏమిటంటే సంబంధంలేని కొన్ని వర్గాలు దీనిని ఆసరాగా తీసుకొని, సంస్కృతి, కళలపై సరైన చర్చకు తావివ్వడం లేదు.

సాంస్కృతిక వ్యవహారాల విషయాలలో పెరుగుతున్న వైషమ్యాలపై సరైన చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. కళ, సంస్కృతి, సంగీతం విషయాల్లో భారత దేశం ఎప్పుడూ ఓర్పును ప్రదర్శించింది. సంస్కృతికి సంబంధించినదైనా భారతదేశం యొక్క ఈ అభ్యుదయ ఆలోచనా పరంపరను మనము నొక్కివక్కాణించవలసిన సమయం ఆసన్నమైనది.

(ఒ.పి. కోహ్లీ)

కేంద్ర కార్యాలయ అధికారి